జయశంకర్‌సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బాలయ్య,తదితరులు

జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పెండ్యాల నగేశ్, బీఆర్ఎస్ నాయకులు

కందుకూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద
జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో సరిత

జయశంకర్ సార్‌కు ఘన నివాళి

ఎల్బీనగర్, ఆగస్టు 6 : తెలంగాణ ఆవశ్యకతను చాటిచెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం ప్రొఫెసర్ జయశంకర్ అని హయత్‌నగర్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య అన్నారు. దివంగత జయశంకర్ జయంతి సందర్భంగా హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హయత్‌నగర్ సూపరింటెండెంట్ మహేందర్, పవిత్ర, భాగ్యలక్ష్మి, డీఈ దామోదర్ సిబ్బంది పాల్గొన్నారు.

● ఆర్కేపురం: ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని సరూర్‌నగర్ గ్రంథాలయ ఇన్‌చార్జి బాలయ్య అన్నారు. మంగళవారం సరూర్‌నగర్ డివిజన్‌లోని గ్రంథాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి నిర్వహించారు.

● మన్సూరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఎల్బీనగర్ నియోజకవర్గం టీజేఎస్ అధ్యక్షుడు కేవీ రంగారెడ్డి తెలిపారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలకు ఆయన హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దుర్గయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్, జగన్, మా ణిక్‌రెడ్డి, పరమేశ్‌యాదవ్, శ్రీశైలం, వెంకటేష్‌గుప్త, సోమన్న, యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

● చంపాపేట: ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఓ వ్యక్తి కాదు తెలంగాణ మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున సాగేందుకు ఊపిర్లూదిన నాయకుడు అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వింజమూరి రాఘవాచారి అన్నారు. మంగళవారం జయశంకర్ సార్ జయంతి సందర్భంగా చంపాపేట ప్రైమరీ స్కూల్ వరణలో ఉన్న ఆయన విగ్రహం వద్ద ఉద్యమకారులు రాము, లక్ష్మణ్, బైగళ్ల రాము ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, సీనియర్ నాయకులు కట్ట వెంకటేశ్, రమాదేవి, కొత్తపేట ప్రభాకర్, ఉద్యమకారుడు నర్సింహారెడ్డి, వసంతరెడ్డి, బొంబాయి(యాదయ్య), విద్యాసాగర్ పాల్గొన్నారు.

● ఆర్కేపురం: స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పెండ్యాల నగేశ్ పేర్కొన్నారు. కొండ్ర శ్రీనివాస్, సిద్ధగోని వెంకటేశ్‌గౌడ్, జగన్మోహన్‌రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్, రమేశ్ కురుమ, మురళీధర్‌రెడ్డి, యాదమ్మ తదితరులు ఉన్నారు.

● కందుకూరు: జయశంకర్ సార్‌ను ఎల్లప్పుడు ఆయనను యాదిలో ఉంచుకోవాలని ఎంపీడీవో సరిత అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడువాలని సూచించారు. ఆయన జయంతిని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం వద్ద చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో సూపరింటెండెంట్ సులోచన, సీనియర్ అసిస్టెంట్ పద్మ, జూనియర్ అసిస్టెంట్ మహాలక్ష్మి, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్‌లు రవికుమార్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

● మన్సూరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కీలకభూమిక పోషించారని మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చెంగల్ చంద్రమోహన్, సిద్ధగోని నర్సింహాగౌడ్, విజయభాస్కర్ రెడ్డి, రామాచారి, సల్వాచారి పాల్గొన్నారు.

● ఎల్బీనగర్‌లోని నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త హాజరై ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని త్యాగం చేశారని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన మార్గంలో యువత పయనించి సమాజ అభివృద్ధి కోసం పాటు పడాలని సూచించారు.

హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో
జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉప కమిషనర్ యాదయ్య

నేదునూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో
జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

నివాళులర్పిస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

చంపాపేటలో జయశంకర్ సార్ విగ్రహానికి
పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వింజమూరి రాఘవాచారి

జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎల్బీనగర్ నియోజకవర్గం
టీజేఎస్ అధ్యక్షుడు కేవీ రంగారెడ్డి

ఎల్బీనగర్‌లో సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న
మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

జయశంకర్ సార్ చిత్ర పటానికి
నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాదులు

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

సమీక్ష సమావేశంలో అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే బలాల

సైదాబాద్, ఆగస్టు 6 : నియోజకవర్గ పరిధిలోని అపరిష్కృత సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులను ఆదేశించారు. మంగళవారం అజంపురా డివిజన్‌లోని ఎంఐఎం పార్టీ ఆఫీస్‌లో జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా చేయాలని, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అజంపురా డివిజన్ కార్పొరేటర్ అబ్రార్, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు, ఎంఐఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

మన్సూరాబాద్, ఆగస్టు 6: సీఎం సహాయనిధి ఎంతో మంది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. నగరంలోని నారాయణ గూడకు చెందిన అనిత అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందింది. ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న కుటుంబసభ్యులు విషయాన్ని చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సీఎం సహాయనిధి నుంచి రూ. 60 వేలను మంజూరు చేయించి చెక్కును మంగళవారం నాగోల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బాధిత మహిళ కుటుంబసభ్యులకు అందజేశారు. ఐవీఎఫ్ సాంస్కృతిక కమిటీ చైర్‌పర్సన్ అనురాధ పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

కందుకూరు: సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని గుమ్మడవెల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ తెలిపారు. గుమ్మడవెల్లి తండాకు చెందిన సునీత అనారోగ్యంగా ఉండడంతో ఖర్చుల కోసం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకారంతో రూ. 60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు గంగాపురం అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ప్రభాకర్

అక్రమ పార్కింగ్‌తో ఇక్కట్లు

వనస్థలిపురం, ఆగస్టు 6 : తమ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో నిత్యం అక్రమంగా వాహనాలు పార్కింగ్ చేస్తూ ఇబ్బందులు కలిగిస్తున్నారని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ శ్రీబాలాజీనగర్ కాలనీ వాసులు మంగళవారం కార్పొరేటర్ లచ్చిరెడ్డి, ట్రాఫిక్ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఎన్‌రెడ్డినగర్ నుంచి తమ కాలనీకి ఉన్న ప్రధానరహదారికి ఇరువైపులా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమ పార్కింగ్ చేసినవారికి చలాన్లు వేయాలని కోరారు. కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి, సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కాలనీ ప్రధాన కార్యదర్శి ముడుపు సందీప్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కృష్ణాగౌడ్, అశోక్ కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్పొరేటర్ లచ్చిరెడ్డికి వినతిపత్రం
అందజేస్తున్న బాలాజీనగర్ కాలనీవాసులు

పాఠశాలల్లో మౌలిక వసతులు కరువు

మన్సూరాబాద్, ఆగస్టు 6: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంతో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. మన్సూరాబాద్ రెవెన్యూ ప్రెస్‌కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఆయన మంగళవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, ఉపాధ్యాయులు రామలింగం, నాయకులు పాతూరి శ్రీధర్‌గౌడ్, సాయిరాం గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డికి వినతి
పత్రం అందజేస్తున్న హెచ్ఎం యాదగిరి

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

వనస్థలిపురం, ఆగస్టు 6 :కాలనీల్లో దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ సూచించారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉర్మిళ నగర్ కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమల ద్వారా ప్రమాదకరమైన రోగాలు వచ్చే అవకాశముందన్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ డీసీ జకియా సుల్తానా, డీఈ వెంకటేశ్, ముని నాయక్, సల్మాన్, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

చంపాపేట, ఆగస్టు 6: శ్రీ అన్నపూర్ణ ట్రస్ట్ వారికి అన్నదానం చేయాలన్న ఆలోచన తట్టడం ఎంతో అద్భుతమని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త బిల్ల కంటి కిరణ్‌కుమార్ గుప్తా అన్నారు. మంగళవారం చంపాపేట ప్రధాన మార్గంలోని కావ్య శానిటేషన్ వ్యాపార సముదాయం ముందు శ్రీ అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో బిల్లకంటి కిరణ్‌కుమార్ గుప్తా పాల్గొని మాట్లాడుతూ..మొదటి నెల నిర్వహించిన అన్నప్రసాద వితరణ ట్రస్ట్ సభ్యుల సహకారంతో పాటు మంచుకొండ రామూర్తి పద్మజ,వారి కుమార్తె లాస్య మంచుకొండ చిన్న భిక్షమయ్య ఆర్థిక సహాయం అందజేయడాన్ని కిరణ్‌కుమార్ గుప్తా అభినందించారు. ఈ కార్యక్రమంలో అనంతుల రవి శెట్టి, పద్యనారాయణ, ఆకుల సంతోశ్, కండెరాం నరేశ్, రఘువీర్, కొండూరు రవి, చరణ్, రామ్‌రాజ్ కృష్ణయ్య, గంప ప్రవీణ్, సారపు రమేశ్, సారపు రత్నం, పూర్ణాల కిరణ్, కూర సతీశ్, భానేనూరి బ్రహ్మం, బిల్ల కంటి శ్రీనివాస్, పాల్గొన్నారు.

చంపాపేటలో అన్నదానం చేస్తున్న శ్రీ
అన్నపూర్ణ అన్నదాన ట్రస్ట్ నాయకులు

నాలుగేండ్ల స్థానికత వైద్య విద్యార్థులకు శాపం

మలక్‌పేట, ఆగస్టు 6: ప్రభుత్వం తీసుకొస్తున్న 4 ఏండ్ల స్థానికత వైద్య విద్యార్థులకు శాపంగా మారనుందని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని న్యూ నోబుల్ కళాశాలలో నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 9, 10 తరగతులు తెలంగాణలో చదువుకొని ఇంటర్, ఆపైన ఆంధ్రాలో చదువుతున్న విద్యార్థులకు స్థానికత అడ్డంకిగా మారనుందని, వారు స్థానికతను కోల్పోయే అవకాశం ఉందన్నారు. పీడీఎస్‌యూ ఈస్ట్‌జోన్ అధ్యక్షుడు మందుల సైదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీడీఎస్‌యూ
రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

ఘనంగా పోచమ్మ అమ్మవారి పూజలు

కర్మన్‌ఘాట్ పోచమ్మ ఆలయ ప్రారంభోత్సవ గణపతి పూజలు

చంపాపేట, ఆగస్టు 6: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లో నూతనంగా నిర్మాణం పూర్తయిన పోచమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేద పండుతులు బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరణ్ శర్మ గురూజీ మంత్రోచ్ఛరణలతో పోచమ్మ అమ్మవారి విగ్రహాలకు పూజలు నిర్వహించారు. ఉదయం షోడశ గణపతి పూజ, దేవస్వస్తి పుణ్యాహవాచనం గోపూజ, మంఘశ వాయిద్య ఘోష, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, అంఖండ దీపస్థాపన, అంకురార్పణ, వనగ్రహ సర్వతో, లింగతో బంద్ర మండల ఆరాధన బ్రహ్మ కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ కార్యక్రమాలు, ప్రదోష పూజ, నవవిధహారతులు, మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి నిర్వహించారు.

ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

ఆర్కేపురం: విద్యార్థులు ఆరోగ్యంపై దృష్టిసారించాలని నందూ ఆర్మీ ఫిజికల్ అకాడమీ డైరెక్టర్ నందూ నాయక్ అన్నారు. మంగళవారం నందూ ఆర్మీ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా నందు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఫిజికల్ ఈవెంట్లు క్వాలి ఫై అయిన తర్వాత మెడికల్ చెకప్ ఉంటుందని సమస్య ఉంటే ఈ క్యాంపు ద్వారా ముందుగానే తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మలక్‌పేట, ఆగస్టు 6: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మూసారాంబాగ్ ఎస్‌బీఐ కాలనీ పార్కులో ఆమె మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నానాటికి కలుషితమవుతున్న పర్యావరణాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నా రు. కాలుష్యంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, దా నిని పరిరక్షించుకోవాలన్సిన బా ధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి సమస్త ప్రాణికోటిని కాపాడుతుందన్నారు.

కందుకూరు: ప్రజలు తమ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ సరిత తెలిపారు. మండల పరిధిలోని కొత్తగూడ గ్రామ పంచాయతీలో పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రంగా పరిసరాలు లేకపోవడంతో అంటువాధులు వ్యాపిస్తాయని తెలిపారు. ప్రజలు తమ ఇంటి చుట్టు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.స్వచ్ఛదనం, పచ్చదనం తప్పకుండా పాటించాలని కోరారు.అలాగే పచ్చదనం చేపట్టాలని అందుకోసం మొక్కలను నాటి పరిక్షించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, నర్సింహ, మం జుల, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగూడలో పరిసరాలను శుభ్రం చేస్తున్న సిబ్బంది

మొక్కలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

సన్మానం

ఆర్కేపురం, ఆగస్టు 6 : సత్కారాలు, సన్మానాలతో బాధ్యత మరింత పెరుగుతుందని షాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటూరి రవీందర్ రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ పార్కు వాకర్స్ అసోసియేషన్‌కు కుర్చీలను అందజేసినందుకు నెంటూరి అరవింద్‌రెడ్డి, వాటర్ ఫిల్టర్ అందజేసిన రెగట్టే నరసింహారెడ్డి, సంవత్సరం పాటు ఉచితంగా ఫిల్టర్ వాటర్ సప్లై చేయనున్న భిక్షం రెడ్డిని అసోసియేషన్ ప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించారు. కాలనీ వాసులు పుష్పలతారెడ్డి, రాఘవ రెడ్డి, ముప్పిడి లింగస్వామిగౌడ్, పగిళ్ల భూపాల్‌రెడ్డి, సతీశ్‌గౌడ్, దయాకర్‌రెడ్డి, రఘువీర్, యాదయ్య, శ్రీనివాస్, శంకర్‌రావ్, శంకరయ్య, సుధాకర్‌గుప్తా, సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, మంచుకొండ సురేందర్‌గుప్తా ఉన్నారు.

తల్లీ కుమారుడు అదృశ్యం

నిర్మల (ఫైల్)

విద్వాన్

మన్సూరాబాద్, ఆగస్టు 6: భార్యాభర్తల మధ్య గొడవతో భార్య తన కుమారుడితో కలిసి అదృశ్యమైన ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, ఎస్‌బీహెచ్ కాలనీకి చెందిన గుగులోత్ బొండేశ్ ,నిర్మల భార్యాభర్తలు. భర్త మందలించడంతో మనస్తాపం చెందిన నిర్మల కొడుకు విద్వాన్‌తో కలిసి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలతో పాటు బంధు, మిత్రుల ఇండ్లలో వెతికినా జాడ తెలియరాలేదు. భర్త ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేద విద్యార్థికి చేయూత

సైదాబాద్, ఆగస్టు 6 : ఇంజినీరింగ్ కాలేజ్‌లో కంప్యూటర్ సైన్స్‌లో సీటు సాధించిన పేద విద్యార్థికి పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ తరుపున చైర్మన్ పుల్లూరి ఉపేందర్ గుప్తా ఆర్థిక సహాయం చేశారు. పాతబస్తీ ఉప్పగూడకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఆదం రమేశ్, లత దంపతులు టైలరింగ్‌పై ఆధారపడి కుటుంబానికి పోషిస్తున్నారు. వారి కుమారుడు ఆదం నలేశ్ ఇంజినీరింగ్ కాలేజ్ కంప్యూటర్ సైన్స్‌లో సీటు సాధించాడు. కాలేజ్‌లో చదువుకోవటానికి ఆర్థిక పరిస్థితి కారణంగా ఉండటంతో, తమ కుమారుడిని చదివించటానికి ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా మారంటంతో పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ పుల్లూరి ఉపేందర్ గుప్తాను కలిసి తన బాధను వ్యక్తం చేశాడు. చలించిపోయిన ఉపేందర్ గుప్తా ఆదం నీలేశ్ కాలేజ్ ఖర్చుల కోసం రూ.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ గుప్తా మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత చదవుల నిమిత్తం అనేకమందికి సహాయ సహకారాలను అందిస్తున్నామని అన్నారు.